నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

మురుగునీటి సమస్యను పరిష్కరిస్తాం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పట్టణంలోని 22వవార్డు, మధురానగర్ దగ్గర ఉన్న గుంతలో నిలుస్తున్న మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్కారం చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. సోమవారం మురుగునీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధురనగర్ పై భాగం నుండి వస్తున్న నీరు రోడ్డుకు అతి సమీపంలో నిలుస్తున్న నీటిని కిందికి పంపడానికి డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాల్సిందన్నారు.సమంత అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రష్మిత, ప్రశాంత్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీ: వ్యక్తి మృతి



నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలోని నాయన పల్లి గ్రామానికి చెందిన చెంచు సత్తయ్య(50) హన్వాడ నుండి నాయినోని పల్లి గ్రామానికి కాలినడకన వస్తుండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి వెనుక నుంచి మోటార్ సైకిల్ తో ఢీకొట్టాడు సత్తయ్య తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయి మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలి స్తుండగా మృతి చెందాడు. హన్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన



నవ తెలంగాణ- బాలానగర్

కోడేరు మండల ఎంపీఓపై దాడి జరిగినందుకు సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొడేరు మండల ఎంపీఓపై దాడిని ఖండిస్తూ నల్ల జెండాలతో నిరసన చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యాడి పాండు,బాలానగర్ మండల ఉపాధ్యక్షురాలు ప్రీతి, మండల కోఆర్డినేటర్ వినయ్, నరేష్, బాసు,మతీన్, ఆంజనేయులు, రాంబాబు, కల్యాణి, ఇతర పంచాయితీ కార్యదర్శులు,ఆపరేటర్స్ పాల్గొన్నారు దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగా ధరించి నిరసన తెలిపారు.

సీఏఏను రద్దు చేయాలి

- ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆల్ పార్టీ ముస్లిమ్స్ లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రపతికి రాసిన వినతి పత్రాన్ని సోమవారం ఐటీఓసీ బిల్డింగ్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కన్వీనర్ మోసిన్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం సరికాదని అన్నారు. ఈ చట్టం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఉందనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పొరుగు దేశాల నుండి పీడించబడుతున్న మైనారిటీలకు ఆశ్రయం కల్పించాలనే చట్టంలో ఉన్నప్పటికీ ముస్లిం శరణార్థులను దాని పరిధి నుండి మినహాయించడం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. సమానత్వం, న్యాయం , లౌకికవాదం సూత్రాలు మన దేశం పునాదిని ఏర్పరుస్తాయనీ, ఏ చట్టం అయినా ఈ పునాది విలువలను ప్రతిబింబించాలనీ అన్నారు.ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ నుండి వచ్చిన ముస్లిం శరణార్థులను చేర్చడానికి అవసరమైన సవరణలు జరిగే వరకు అమలును సమర్థించమన్నారు.. ముస్లిం శరణార్థులను చేర్చడానికి %జాూాా%ని సవరించడం ద్వారా, మన లౌకిక ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చనీ తెలిపారు. వెంటనే పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాది, ప్రధాన కార్యదర్శి జాకీర్ అడ్వకేట్, ఆయా పార్టీల నాయకులు సమద్ ఖాన్, మీర్జా ఖుద్దూస్ బేగ్, నూర్ ఖాన్, యూసుఫ్ బిన్ నసెర్, అజ్మత్ అలీ, అవెజ్, కలీం సాబెరి, హామెద్ ఖాన్, రహీం మజహర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి సిద్ధమవుతున్న మొక్కలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

గత ప్రభుత్వం చేపట్టినటువంటి హరితహారం కార్యక్రమానికి నర్సరీలో మొక్కలు సిద్ధమవుతున్నాయి. మండలంలో పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున దానిమ్మ, చింత, కానుగ మొక్కలు, ఉసిరికాయల మొక్కలు, లాంటి వివిధ రకాల మొక్కలను నర్సరీలో పెంచడం జరుగుతుంది. ఈ రకమైన మొక్కలను జూలై మరియు ఆగస్టు నెలలో గ్రామాలలోని వివిధ ప్రదేశాలలో, రోడ్ల ప్రక్కన ప్రభుత్వ కార్యాలయాల దగ్గర నాటడం జరుగుతుంది. మండలంలో సుమారుగా 50 నుండి 60,000 మొక్కలు నాటగా 30వేల మొక్కలు బ్రతికాయని అధికారులు తెలియజేశారు కొందరు రైతులు చెట్ల యొక్క నీడ పొలంలో పడడం వలన మొక్కలను నరికి వేస్తున్నారని ,కొన్ని మొక్కలేమో ఆవులు మేకలు లాంటి జీవాలు తినడం వలన చనిపోతున్నాయని అధికారులు వెల్లడించారు. నర్సరీలో ఒక్కొక్క మొక్క పెంచడానికి పది రూపాయలు ఖర్చు అవుతున్నాయని మరియు ఒక్కొక్క గ్రామపంచాయతీకి సుమారుగా లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని అధికారులు తెలియజేశారు. కొన్ని కొన్ని గ్రామాల్లో రోడ్ల ప్రక్కన నాటినటువంటి మొక్కలు పెరిగి చెట్లుగా మారాయని మరికొన్ని గ్రామాలలో మొక్కలు ఎండిపోయాయని మొక్కల పేరిట లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని ఆయా గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో ఉండేటటువంటి వాచర్లకు ఒక రోజుకు 150 రూపాయలు మాత్రమే రావడం జరుగుతుందని ఈ వేతనం కూడా నెల నెల రావడంలేదని ఎన్నో నెలల పెండింగ్ డబ్బులు ఉన్నాయని వారి యొక్క బ్రతుకు సాగించడం కూడా కష్టతరంగా మారిందని వారికి వేతనాలు చెల్లించి వారిని మొక్కల దగ్గరే పెడితే మొక్కలు చనిపోవని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సందర్భంగా జి.రాముడు మాట్లాడుతూ తమకు నర్సరీలో మొక్కలు పెంచడం ద్వారా ఒక రోజుకు 150 నుండి 200 రూపాయలు వస్తున్నాయని ఈ డబ్బులు కూడా తెలియని రావడంలేదని ఇల్లు కడగడం చాలా కష్టంగా ఉందని పెండింగ్ డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. మొక్కలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించొద్దని మొక్కలు భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని వాటి వలన ఎన్నో రకాల లాభాలు ఉన్నాయని వాచర్లకు చేయించాల్సినటువంటి వేతనాలను వెంటనే చెల్లించాలని పెంట్లవెల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కురుమయ్య అన్నారు.

అవకాశవాదులను ప్రజలు నమ్మరు.

- బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్

నవతెలంగాణ -కందనూలు

బహుజనులు రాజ్యాధికారం సాధించాలంటే నాయకులు ఎన్నో త్యాగాలకు,ధైర్య సాహసాలకు,రాజ్యం చేసే కుట్రలను ఎదుర్కోడానికి సిద్ధపడాలని బహుజన్ ముక్తి పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ తెలిపారు.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి కొందరు నాయకులు వ్యక్తి గత స్వార్థ రాజకీయాల కోసం బహుజన వాదం ముసుగులో వచ్చి బహుజన వాదాన్ని తాకట్టుపెట్టైనా సరే తాము పదవులు అనుభవించాలని చూస్తున్నారు.కాని ఇలాంటి అవకాశవాదులను ప్రజలు నమ్మరని,ప్రజాక్షేత్రంలో వీరికి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని హెచ్చరించారు. బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా బహుజన్ ముక్తి పార్టీ బహుజనుల తరఫున నిలబడి బహుజన రాజ్యం సాధించే దిశలో రాజీలేని పోరాటం చేస్తుందని టీఎంపి ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని బియంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ భరోసా ఇచ్చారు.తాము నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి బీఎంపి పార్టీ అభ్యర్థిగా తాను భరిలో ఉంటున్నానని ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంట్ లో బహుజనుల గొంతుక వినిపిస్తానని తెలిపారు.

ఆయారాం... గయారాం

- ఎజెండాలు వదలి జెండాలను చేతపడుతూ..
- జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు
- పార్టీ మారుతున్న ప్రధాన నాయకులు

పేరు మోసిన నాయకులు సిద్ధాంతాలను నమ్మి రాజకీయ పార్టీలోకి వచ్చిన వారు సైతం అవకాశాలు రాకుంటే పార్టీని తృణపాయంగా వదులుతున్నారు. బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టడానికే నేను బీఎస్పిలో చేరాను అన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బీజేపీకి నేనే బీజం అని చెప్పిన మాజీ ఎంపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితెందర్‌రెడ్డి బీజేపీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధం అయ్యారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఇంకా అనేక ముఖ్య నాయకులు పార్టీలు మారే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.



మర్రి జనార్ధన్‌రెడ్డి

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ
-మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆరాధ్యుడుగా భావిస్తారు. ఎస్సీ గురుకులాలకు ముఖ్యకార్యదర్శిగా ఉండి బడుగులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆయన విశేష కృషి చేశారు. దళిత చిన్నారులను హిమాలయ పర్వతాలను అదిరోహించేలా చేశారు. స్వచ్ఛంద సంస్థ స్వేరోను ఏర్పాటు చేయడం ద్వారా దళితులకు బరోసా కల్పించారు. ప్రజలకు మరింత విస్తృతమైన సేవలు అందించాలంటే రాజకీయాలలోకి రావాలని ఆయన ఎస్పీ క్యాడర్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు. బీఎస్పీలో చేరిన తర్వాత బీఆర్ఎస్‌ను బొందపెట్టడమే తన దేయం అన్నారు. అనేక విమర్శానాస్త్రాలను ఎక్కుపెట్టారు. ఎమ్మెల్యేగా సిర్‌పూర్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు తాజాగా బీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా దళిత బీసీ మైనార్టీ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి జనార్ధన్‌రెడ్డి మూడో సారి పోటీ చేసి ఓడిపోయారు. ఎవరు ఓడినా.. ఉమ్మడి జిల్లాలోనే మోదట గెలిచేది మర్రి జనార్ధన్‌రెడ్డి అనే ప్రచారం జరిగింది. కాని స్వల్ప ఓట్లతో ఓడిన ఆయన ఇప్పుడు మల్కాజిగిరి ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటే చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మాజీ ఎంపీ ఎపి జితేందర్‌రెడ్డి బీజేపి నుంచి మహబూబ్‌నగర్ ఎంపిగా పోటీ చేయాలని టికెట్ ఆశించారు. ఇక్కడి నుంచి అనూహ్యంగా ఆపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు అవకాశం ఇవ్వడంతో ఆయన బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఢిల్లీ అధికార ప్రతినిధిగా అవకాశమిచ్చారు. నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరి ఆయన కుమారుడికి నాగర్‌కర్నూల్ టికెట్ ఇప్పించుకున్నారు. వనపర్తి జడ్పీటీసీ లోక్‌నాథ్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సైతం బీజేపీలో చేరిపోయారు. మునుముందు ప్రధాన నాయకులు పార్టీలు మారే యోచనలో ఉన్నారు.ఎవరు పార్టీ మారినా అభ్యంతరం లేదు... గతంలో అన్న మాటలు గుర్తుకు తెచ్చుకొని నాయకుల సచ్ఛీలతపై సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

ఎజెండాలు వదిలి : జిల్లాలో పార్టీలు మారుతున్న నాయకులకు జెండాలు తప్ప ఎజెండాలు పట్టడం లేదు. అధికారం తప్ప పార్టీల బావజాలం వారికి అవసరం లేదు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ సీనియర్ నాయకులు ఎంపీ రాములు మొన్నటి వరకు లౌకిక నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. బీజేపి మత బావజాలం పట్ల ఆయన అనేక విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన బీజేపి తీర్థం పుచ్చుకొని కోడుకును ఎంపిగా నెలబెట్టడాన్ని చూస్తుంటే ఆయనకు అధికారం మీద ఉన్న యావ బావజాలం మీద ఉన్నట్లు కనిపించడం లేదని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు మారుతున్న క్రమంలో వారు మారే పార్టీ బావం జాలం సిద్ధాంతం తధితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని పులువురు కోరుతున్నారు.



పి.రాములు



జైపాల్‌యాదవ్



జితెందర్‌రెడ్డి

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి


- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్



నవ తెలంగాణ - జడ్చర్ల

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి.రెండు ఫోటో విధానాన్ని రద్దు చేయాలి.. కొలతల విధానాన్ని తీసివేయలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలు గుట్టకాడిపల్లి, అల్వాల్ పల్లి ,నెక్కొండ ,గోప్లాపూర్, లింగంపేట్, చిన్న ఆదిరాల ,గొల్లపల్లి ,మల్లె బోయిన్పల్లి,ఆలూర్ ,యసాయి కుంట, బూరుగుపల్లి,చర్లపల్లి గ్రామాలలో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి సర్వే చేశారు. అ సర్వేలో ఉపాధి కూలీల సమస్యలను జడ్చర్ల ఎంపీడీవో అధికారి బాల్ రెడ్డి కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన అందజేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉపాధి కూలీలకు బడ్జెట్లో కోత విధించి వారికి అందకుండా చేయాలని సకల ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని అందుకు ఉదాహరణగా పని ప్రదేశాల్లో పారా గడ్డపార గొడ్డలి ,కొడవలి ,తట్టలు పనిముట్లు ఇవ్వడం లేదు అదేవిధంగా టెంటు సౌకర్యం కల్పించడం లేదన్నారు. పని ప్రదేశానికి ఉపాధి కూలీలు గ్రామం నుంచి రావాలన్నా రవాణా సౌకర్యం కల్పించడం లేదు జాబ్ కార్డులను తొలగించి రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా లక్షల జాబ్ కార్డులను తొలగించి ఉపాధి కూలీలను పనికి దూరం చేసిందన్నారు. మండలంలోని పలు గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని రవాన సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా ఉపాధి కూలీలకు వారి గ్రామంలోని కూలీ డబ్బులు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అధికారి బాల్ రెడ్డి గారితో మాట్లాడడం జరిగిందన్నారు. రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 600 నుండి 800 రూపాయలు ఇవ్వాలని పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కొలతల విధానాన్ని తీసేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జి ఆండాలు, ఈర్లపల్లి యాదయ్య, ఉపాధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

మామిడి పండ్లతో ఉపయోగాలేన్నో..



నవతెలంగాణ -కొల్లాపూర్

మామిడి పండ్లకు కబుర్లు తుడవడం ద్వారా రైతులకు ఆర్థిక లాభం కలుగుతుంది కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన అధికారి ఎం లక్ష్మణ్ సోమవారం పట్టణంలోని కార్యాలయంలో వివరించారు. తెలంగాణ రాష్ట్రం మామిడిలో కాయ అభివృద్ధి చెందే దశలో పండు ఈగ తెగుళ్ల ఆశించడం ద్వారా ఎక్కువగా నష్టం చేకూరుతుంది. దీని నివారణకు , మామిడికాయ పక్వత చెందటానికి హీట్ యూనిట్ 585 గంటలు అవసరం. కాబట్టి హీట్ యూనిట్ మాంగో బ్రౌన్ కవర్స్ ద్వారా లభిస్తాయి. కాబట్టి కాయ రంగు నాణ్యత పెరిగి ఈ మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. ఈ రకం పండ్లు ఇతర దేశాలకు కూడా ఎక్కువగా దిగుమతి కూడా చేసుకోవచ్చు.

ఉపయోగాలు :ఈ విధంగా ఈ కవర్లు తొడిగిన కాయలకు మసిమంగు(రాతి మంగు) ఒక కాయ నుండి మరొక కాయకు వ్యాప్తి చెందకుండా కాపాడుతుంది. .తామర పురుగులు కాయని గోకి తినకుండా కాపాడుతుంది. పండు ఈగ ప్రభావం నుండి కాపాడుతుంది.కాయలకు నేరుగా సూర్యరశ్మి తాకడం ద్వారా సన్ బర్న్ అంటే కాయ ఒకవైపు మాడిన కలరు కలిగి ఉండడం ద్వారా మార్కెట్లో తక్కువ ధర పలుకుతుంది. ఈ కవర్ల ద్వారా దాన్ని అదుపు చేయవచ్చు. అదేవిధంగా కాయ మంచి సైజ్ , బంగారు



రంగు కలిగి నిగనిగలాడుతూ కనిపించడం ద్వారా మార్కెట్లో మంచి ధర కూడా పలుకుతుంది.అంతేకాకుండా కాయ పైన రెండు ఇంచుల కొమ్మ కాడకు ఈ కవర్లు కట్టడం ద్వారా అకాల వర్షాలు వచ్చిన కాయ రాలకుండ ఈ ఫ్రూట్ కవర్ కాపాడుతుంది. చివరగా మనం అనేక మందులను పిచికారి చేయడం జరుగుతుంది. అవి నేరుగా కవర్లు తొడిగిన కాయల మీద పడడం జరగదు, కావున వినియోగదారుల ఆరోగ్యం పై కూడా ఎలాంటి దుష్ప్రభావాలు చూపకుండా మామిడి ఫ్రూట్ కవరు కాపాడుతుంది

ఉద్యమ ధర్మానికి దక్కని ఎంపీ పీఠం!

- ధర్మం ఓడింది దౌర్జన్యం గెలిచింది!
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ !
- ఉద్యమ ధర్మానికి ఎంపీ టికెట్ ఇస్తే గెలిపించి వేస్తాం
- దళిత సంఘాల నేతలు



నవతెలంగాన- కందనూలు

ధర్మం ఓడింది దౌర్జన్యం గెలిచింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరాయోని పాలయ్యింది . 40 దశాబ్దాల ఉద్యమ కెరటానికి దక్కని ఆత్మగౌరవం అయినా సరే బీఆర్ఎస్‌ను వీడని బహుజన బాంధవుడు ధర్మాత్ముడు ధర్మరాజు అని. దళిత సంఘాల నేతలు బీఆర్ఎస్ నాయకులు ధర్మరాజును కొనియాడారు నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇవ్వద్దని ధర్మరాజు కు ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ కోరారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు జెట్టి ధర్మరాజుకు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బి అర్ ఎస్ నాయకులు కొత్తపల్లి అభిమన్యు నరిగే నరేందర్ ఆదిరాల వెంకటయ్య తదితరులు మాట్లాడారు ఉద్యమకారులైన మందకృష్ణ మాదిగను ప్రొఫెసర్ కాసింను జైలుకు పంపించిన చరిత్ర. కేసీఆర్ది అన్నారు.కేసీఆర్ హరీష్ రావు పిలుపుమేరకు ఎన్నో తెలంగాణ ఉద్యమాలు నిర్వహించిన ధర్మరాజును వదిలేసి కేసీఆర్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుని కేఆర్ఎస్ పార్టీలోకి ఎందుకు చేర్చుకున్నారు ఎంపీ టికెట్ ఎందుకు ఇస్తున్నారు కేసీఆర్ తెలపాలని డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నల్లమల్ల ముద్దుబిడ్డ ఉద్యమాల సూర్యుడు మదర్ తెరిసా ఉద్యమాలకు గర్భగుడి లాంటి ధర్మరాజుకు ఎందుకు ఎంపీ టికెట్ ఇవ్వడంలేదని ప్రశ్నించారు ఇప్పటికైనా కేసీఆర్ హరీష్ రావు స్పందించి జెట్టి ధర్మరాజు ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమకారుల ఉసురు టిఆర్ఎస్ పార్టీకి ముట్టి ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకుండా ఓడిపోతారని శాపించారు ఈ కార్యక్రమంలో శివశంకర్ కొమ్ము పరుశురాం మద్దిలేటి మహేందర్ శ్రీనివాసులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

రెడ్డి సేవా సమితి సేవలు చిరస్మరణీయం

- చల్లా వంశీచంద్ రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్ నగర్

సమాజంలో మార్పు,అభివృద్ధి మూలసూత్రంగా పెట్టుకొని ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి సామాజిక వర్గాల బిడ్డల కోసం పాలమూరు రెడ్డి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు చిరస్మరణీయమని సిడబ్ల్యూసీ ప్రత్యేక అహ్వానితులు,మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు, సోమవారం పాలమూరు రెడ్డి సేవా సమితి ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గాలు విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక ఉన్నత విద్యా దూరం అవుతున్న కుటుంబాలు ఇప్పటికీ కొనసాగుతున్న ఈ రోజుల్లో రెడ్డి సేవా సమితి ముందుకు వచ్చి హాస్టల్ వసతులను,విద్యా అవకాశాలను కల్పించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు,గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మీ పథకం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు ఇస్తున్నట్లుగా పేరుకే అగ్ర వర్ణాల కులం తప్పా..ఆర్థికంగా వెనకబాటుకు గురైన రెడ్డి కుటుం బాల తో పాటు ఇతర సామాజిక వర్గాలు నేటికీ ఉన్నాయని ప్రభుత్వాలు బాధ్యత గుర్తించి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని అనాడు తాను అసెంబ్లీ వేదికగా ఆర్థికంగా వెనుకబడిన కులాల వారికి కళ్యాణ లక్ష్మీ పథకాలతో పాటు అభివృధి పథకాలను వర్తింప చేయాలని పోరాడి సాధించడం జరిగిందని అయన తెలిపారు. ఈ ప్రజా పాలనలో అభివృద్ధి అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ పథకాలను రూపొందించి అమలు జరుపుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా ప్రతి ఒక్క సామాజిక వర్గాలు అండగా ఉండాలని అయన కోరారు. తాము ఎక్కడున్నా ప్రజాభివృద్ధి కోసం సామాజిక వర్గాల సంక్షేమం కోసం ముందుండి పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,సలహాదారుడు ఏపి జితేందర్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి,పాలమూరు రెడ్డి సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని అయోధ్య నగర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి 35 మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఫిర్యాదు మేరకు హన్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియలేదు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూ బ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలి ంచారు.



కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్ చేరిక



పెబ్బేరు : పెబ్బేర్ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్, సామాజికవేత్త మంద అక్కమ్మ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం వనపర్తి ఎమ్మెల్యే నివాసంలో అక్కమ్మకు కండువా కప్పి ఎమ్మెల్యే మెగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలో రెండో వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అక్కమ్మ అప్పట్లో మున్సిపల్ చైర్మన్ పదవి ఆశించి భంగపడ్డారు. అప్పటి నుంచి పార్టీ పట్ల పట్టీ పట్టనట్లుగా ఉన్నారు. ఈ కార్యక్రమం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, కొంతం దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,గంధం సునీల్, వినయ్, బొజ్జలమ్మ, ఎద్దుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రెడ్డి సేవా సమితికి విరాళం



వీపనగండ్ల : మండలంలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన ఎద్దుల వెంకటరెడ్డి సతీమణి కీర్తి శేషులు నారాయణమ్మ స్మారకర్థంతో కుమారుడైన ఎద్దుల నరేందర్ రెడ్డి వనపర్తిరెడ్డి సమితికి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నారాయణరెడ్డి, మందడి మేఘారెడ్డి సభ్యులు గౌని నాగిరెడ్డి కలిసి ఎద్దుల వెంకటరెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. రెడ్డి సేవా సమితికి విరాళం అందించిన వారికి ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలిపించాలి



నవతెలంగాణ - పెబ్బేరు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో నవీన్ కుమార్ రెడ్డి దంపతులను సన్మానించి వారిని మంచి మెజార్టీతో గెలిపించాలని స్థానిక సంస్థల నాయకులను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించడం జరిగిందని జెడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్ తెలిపారు. ఆదివారం సాయంత్రం పెబ్బేరు ఉమ్మడి మండల బీఆర్ఎస్ ఎంపీపీ , జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు నవీన్ కుమార్ రెడ్డిని కలిశారు. తప్పకుండా ప్రతి ఎంపీపీలు, జెడ్పీటీసీలు ,ఎంపీటీసీలు ,కౌన్సిలర్స్ అందరు కూడా మన పార్టీ మనకు ఏ విధంగా అయితే సముచితమైన స్థానం కల్పించిందో అలాంటి పార్టీకి ఎలాంటి విభేదం లేకుండా మనలను మనం కాపాడుకుంటూ మనకు వచ్చిన అవకాశాన్ని ఎమ్మెల్సీ ఓటు ద్వారా మన పార్టీకి కానుకగా ఇవ్వాలని అందరూ ముక్త కంఠంతో ఏకగ్రీవ వాక్యానంతో నినాదించినారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం



నవతెలంగాణ - పెబ్బేరు

మార్చి 9 నుంచి 23 వరకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం సూగురు ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో మండల స్థాయిలో కార్యక్రమం నిర్వహించారు . ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి దేవి మాట్లాడుతూ గర్భిణులుగా ఉన్నప్పటి నుంచి చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం , ఆకుకూరలు, కూరగాయలు, పాలు , పండ్లు తీసుకోవడంపై , ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు, ఆహార నియమాలు, ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. తల్లిపాలు ఇవ్వడంపై పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టడం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వడం ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వడం, 24 నెలల వరకు తల్లిపాలు కొనసాగించడం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో చేసిన వంటకాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్స్ రంగయ్య , వెంకట్ రెడ్డి మరియు పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ గౌడ్, ఏఎన్ఎం అనురాధ మరియు మండల్ అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

నవ తెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో సోమవారం సాయంత్రం బస్టాండ్ సమీపంలో ఆత్మకూరు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు బాల్య వివాహాలు ,రోడ్డు భద్రత, సైబర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎవరికైనా బ్యాంకు వారం అని ఓటీపీ అడిగితే చెప్పవద్దని, అలాగే మైనర్లకు బైకులు నడుపుటకు ఇవ్వవద్దని ,బాల్య వివాహాలు చేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రోషన్న, బాలరాజు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన 'పది' పరీక్షలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు ,అమరచింత మండల కేంద్రాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆత్మకూరు పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకటీ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ,రెండు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ఈ మూడు కేంద్రాలలో కలిపి మొత్తం విద్యార్థులు 595లో గాను మొదటి రోజు ఒకరు గైర్హాజరయ్యారు. అమరచింత మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటి బా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రెండవది డీఎంఆర్ఎం పాఠశాల రెండు కేంద్రాల్లో కలిపి 306 మంది విద్యార్థులు గాను సోమవారం మొదటి రోజు మొత్తం విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వీపనగండ్ల :మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి అని లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గోవర్ధనగిరి, కల్వరాల్ల ,తుంకుంట, సంగినేనిపల్లి, బొల్లారం, వీపనగండ్ల బాలుర, బాలికల, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలల, కస్తూర్బా పాఠశాల నుంచి 175 మంది విద్యార్థులకు గాను మొదటిరోజు అందరూ హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, మెడికల్ కిట్టు , పోలీస్ బందోబస్తు, తదితర వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

19న చలో చిన్నచింతకుంట : సీఐటీయూ

ఆత్మకూరు : బీడీ కూలిరేట్ల పెంపుకోసం చలో చిన్న చింతకుంట ఉమ్మడి మహబూబ్ నగర్ ఈ నెల 19 న చిన్న చింతకుంట మండల్ కేంద్రంలో సీఐటీయూ అనుబంధం తెలంగాణ బీడీ, సిగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే డిమాండ్ నోటీస్ కార్యక్రమానికి అమరచింత నుంచి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అమరచింత మండలకేంద్రంలో బీడీ కార్మికులకు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ , సిగర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎస్ రమేష్, బుచ్చన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు, ఉపా ధ్యక్షులు ఎస్. అజయ్, కేవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు శ్యాంసుందర్ లు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న బీడీ కార్మికుల వేతనాలు ఒప్పందం రెండు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా డిమాండ్ నోటిస్ ఇచ్చేందికే ఈ నేల 19న చిన్న చింతకుంట లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీడీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలనీ, పీఎఫ్, గ్రాట్యువిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులందరికి జీవన భృతి ఇవ్వాలని, అమరచింత లో 4 వందల బీడీ గుర్తింపు కార్డులు ఉన్న అందరికి జీవన భృతి చాలా మందికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారికంగా మాత్రం అమరచింతలో 6 వందల జీవన భృతి పింఛన్‌లు వస్తున్నాయా, అర్హులైన బీడీ కార్మికులకు కాకుండా వేరే వారికి జీవన భృతి కింద పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి అర్హులైన బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు విజయ్, ప్రకాశం, నిశాంత్, టీ.వీ వెంకటన్న, అనంతమ్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



నీటి కొరత కేసీఆర్‌దే బాధ్యత



- కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

ఆత్మకూరు : రాష్ట్రంలో ప్రస్తుత కరువుకు గత పాలకుల పాపాలే కారణం జూరాల ప్రాజెక్టు నీటి కొరతకు కేసీఆర్ దే బాధ్యత అని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు పాల మూరు ప్రాజెక్టులను పట్టించుకోకుండా ప్రతి ఏటా వందల టీఎంసీల వరద నీటిని సముద్రం పాలు చేసి ఈ రోజు సాగునీటిపై మాట్లాడడం సబబు కాదని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. జూరాల ప్రాజెక్టు దిగువున గత పదేళ్లు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఏ ఒక్కటి రిజర్వేయర్ నిర్మించక పోవడంతో వేల టీఎంసీల జలాలను సముద్రం పాలు చేయడం వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి ఈరోజు పాలమూరు రైతుల పొలాలు ఎండి పోతున్నాయి రిజర్వాయర్లు ఉండి ఉంటే జలాలు పెరిగి బోరు బావులు రీఛార్జి అయ్యి సాగునీటి ఇబ్బందులు ఉండేవి కావని తెలియజేస్తున్నాను.జూరాల జలాశయంలో ఏటేటా పూడిక చేరడం వల్ల నిలువ సామర్థ్యం 17 టీఎంసీల నుండి 9 టీఎంసీలకు పడిపోవడంతో వరద నీరు దిగువుకు వెళ్ళిపోవడంతో రైతులకు సాగు చేసిన వరి రైతులకు సాగునీరు అందడం లేదు.బోర్లలో నీటిమట్టం తగ్గడంతో పంట చేతికందే పరిస్థితి లేదు వేసిన వరి పంట గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండుతున్నాయని ఈ సీజన్ లో సాగునీరు కరువు పరిస్థితులకు కేసీఆర్ ఏ కారణమని తెలియజేసుకుంటున్నాం. కృష్ణ జలాలపై అసెంబ్లీలో చర్చ సమయంలో రాకుండా ఇప్పుడు అడ్డు అదుపు లేకుండా తప్పుడు మాటలులతో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అసెంబ్లీ సమావేశాలు ప్రతిపక్షానికి సాగునీటి గురించి తమ గళం వినిపించే అవకాశం గత పదేళ్లలో లభించలేదని ప్రజా సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో సస్పెండ్లు చేశారు తప్ప అభివృద్ధి నిరూపించలేకపోయారు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ముందుచూపుతోనే ఉమ్మడి జిల్లాలో ఉండే నాలుగు భారీ నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి 90శాతం పూర్తి చేసిన గత ప్రభుత్వం 10 శాతం పనులను కూడ పదేళ్లలో పూర్తి చేయకుండా సాగునీరు రైతు పొలాలకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని తెలియజేసున్నామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెలం గాణ తెచ్చుకుంటే గత పదేళ్ల కాలంలో ఏ ఒకటి పూర్తి చేయకుండా కాలువలు పూర్తయిన బీడు బారిన పొలాలకు సాగునీరు ఇవ్వని చరిత్ర గత ప్రభుత్వాన్నిదని, వారి నిర్లక్ష్యం మూలంగా నీళ్లు లేక పదేళ్ల పాటు ఈ ప్రాంత రైతులు పంటలను ఎండ బెట్టుకోవాల్సి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి మన జిల్లా వ్యక్తి అయినందున మన జిల్లా పై ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పాలమూరు సమస్యలు తెలిసే జూరాల నుంచి కొడంగల్, నారాయణపేట ప్రాంతాలకు ఎత్తిపోతల ద్వారా కృష్ణ నీళ్ల మళ్లించే కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీమని తెలియజేస్తున్నామన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పాలమూరు ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని, ఇచ్చిన హామీలన్నిటిని పూర్తి చేస్తారన్నారు. వంశీచంద్ గెలవకముందే వందల కోట్లు నిధులు పాలమూరుకు తెచ్చి ప్రయత్నం చేస్తున్నారు. గెలిచాక ఏ ఎంపీ చేయని విధంగా పనిచేస్తాడని పూర్తి నమ్మకం జిల్లా ప్రజలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుస్తున్న 'ఆశలు '..!

- నియోజకవర్గానికి 3500, మండలానికి 500 ఇండ్లు,
- 40 ఏళ్ల నుంచి ఎదురుచూపులే ...?
- ప్రభుత్వాలు,పాలకులు మారినా,మారని దుస్థితి
- తరాలు మారినా తలరాత మారలే..
- బుడగ జంగాల ఆవేదన ...?



నవ తెలంగాణ - ఆత్మకూరు

కూలీ చేసుకుని జీవన కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పొందుతున్నారు.వీరికి గత 40 ఏండ్ల నుంచి ఇండ్లు మంజూరు కాలేదు. ఎన్నోసార్లు ఎంతో మంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన ఫలితం దక్క లేదని పలువురు వాపోయారు.

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ శివారులో దాదాపు 20 కుటుంబాలు ఉన్నాయి. వారు బట్టలతో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వీరు స్థితి గతులపై "నవ తెలంగాణ" పరిశీలించింది. మీరు గత 40 ఏళ్ల నుంచి జీవనం కొనసాగిస్తున్నారు. మీరు జీవన వృత్తి జ్యోతిష్యం చెప్పడం, యాచక వృత్తి, రోగాలకు మూలికలు ఇస్తుంటారని, అంతేకాక పశువులను పెంచడం ,కొందరు కూలీ చేసుకుని జీవన కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. వీరికి గత 40 ఏళ్ల నుంచి ఇల్లు మంజూరు కాలేదని మ లుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవి ంచిన ఫలితం దక్క లేదని వాపోయారు. గతంలో ఉమ్మడి జిల్లా లో ఉన్న నాయకులు రాజకీయ నాయకులు, జిల్లా కలెక్టర్లకు కూడా మొరపెట్టుకున్నాం. అయినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు స్పం దించక బట్టలతేనే గుడిసెలో జీవన కొనసాగిస్తున్నట్టు తెలి పారు. వర్షాకాలం వస్తే మా పరిస్థితి దయనీయంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నామన్నారు. అయితే ఇప్పుడున్న మోక్షం లభిస్తుందోనని వేయికళ్లతో ఎదురుచూస్తున్నామని తెలిపారు. గతంలో ఎవరూ అధికారంలో వచ్చిన ఆ పార్టీ వారే లబ్ధి పొందారని, నిజమైన పేదవారిని పట్టించుకోలేదని వాపోయారు. ఇటీవల వివిధ సందర్భాల్లో ప్రస్తుతం ఉన్న నాయకులు ఎవరైతే ప్లాస్టిక్ కాగితాలు కట్టుకొని నివసించే వరకే ప్రాధాన్యత ఇస్తామన్నారు.వారి మా టకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.

30 ఏండ్ల నుంచి ఉంటున్నాం



"నేను 30 ఏళ్ల నుంచి ఉంటున్నాను. పాత జిల్లాలో మహబూబ్‌నగర్ నాయకులకు పెద్ద సార్లకు కలిశాము. అయినా ఫలితం లభించలేదు. ఇటీవల మ క్తల్ వెళ్లి కూడా పెద సారులను కలిసి వచ్చాము. దయచేసి మాకు స్థలం ఇల్లు మంజూరు చేయగలరు".

- సవరమ్మ, బాలకిష్టాపురం

"నిజమైన పేదవారిని గుర్తించాలి ..



"నిజమైన పేదవారిని గుర్తించి ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలి. బుడగ జంగాల వాళ్ల బట్టలతో గుడిసెలు వేసుకుని జీవన కొనసాగిస్తున్నారు. వీరికి పరిస్థితినీ పరిశీలించి ఇల్లు స్థలాలు మంజూరు చేయాలి..

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.రాజు

పదేండ్ల నుంచి దరఖాస్తులు ఇస్తూనే ఉన్నాం



"ఇదివరకు పది సంవత్సరాల నుండి దరఖాస్తులు ఇస్తూనే ఉన్నాము ,స్థలం,ఇల్లు మంజూరు చేయాలని, కానీ ఒకరు కూడా మా గురించి పట్టించుకోలేదు, కనీసం ఇప్పుడైనా పట్టించుకోని మాకు ఇల్లు స్థలాలు మంజూరు చేయగలరని కోరుచున్నాము".

- బీసాన్న, బాలకిస్తాపురం.

స్థలాలు లేని వారికి స్థలం ఇప్పించాలి ..



"గతంలో కొన్ని సంవత్సరాల క్రితం ఒక ఎకరా భూమి ప్రభుత్వ భూమి ఇచ్చారు. భూమికి గ్రామానికి దూరంగా మూడు గ్రామాల శివారులో ఉందని వారు తీసుకోలేదని , ప్రస్తుతం ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇల్లు మం జూరు చేయాలి. స్థలాలులేని వారికి స్థలం ఇప్పించాలని కోరుతున్నాం

- మాజీ సర్పంచ్ తుకారాంనాయక్, బాలకిస్పుటారం

భవన నిర్మాణాలకు నిధుల మంజూరు

- బాబు జగ్జీవన్ రావు ,సంతు సేవాలాల్ భవనానికి 20 లక్షలు
- ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే అందజేత



నవతెలంగాణ- అచ్చంపేట

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు భవన నిర్మాణానికి 20 లక్షల మంజూరు చేస్తానని దండోరా సంఘం నాయకులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ మాటఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం 20 లక్షల రూపాయలు మంజూరైన ప్రొస్టింగ్ కాపీని దండోర సంఘ నాయకులకు ఎమ్మెల్యే అందజేశారు. సంతు సేవాలాల్ భవన నిర్మాణానికి 20 లక్షలు మంజూరు. గిరిజనుల ఆరాధ దైవం సంతు సేవాలాల్ భవన నిర్మాణానికి 20 లక్షలు మంజూరైనట్లు వచ్చిన ప్రొస్టింగ్ కాపీని ఎమ్మెల్యే వంశీకృష్ణ గిరిజన సంఘం నాయకులకు అప్పగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంత్రి నాయక్, అంతటి మల్లేష్, భారతయ్య , చత్రు నాయక్, ఉన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటే మేము



నవతెలంగాణ - తిమ్మాజిపేట

బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఐపీఎస్, తెలంగాణ బీఎస్పీ మాజీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్కడకు వెళ్ళితే అయన వెంటే మేము వుంటామని బీఎస్పీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బిఎస్పి పార్టీకి మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గులాబీ పార్టీ కండువా వేసి వారిని సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మరి కొంతమంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బీఎల్‌వి సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు

నవతెలంగాణ-కొల్లాపూర్



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకోవాలని ఆసక్తిగల 6, 7, 8, 9వ తరగతి విద్యార్థులు బాలికల గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల కొరకు ఈనెల 23 లోగా బీఎల్‌వి సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జోష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జూపల్లి సబ్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ



నవతెలంగాణ -కల్వకుర్తి

విధుల పట్ల విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ఈ లీలావతి హెచ్చరించారు. చారకొండ మండలంలోని జూపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ను సోమవారం మధ్యాహ్నం ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ యార్డ్ పరిశీలించారు. అనంతరం సబ్ స్టేషన్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా విషయంలో సబ్‌స్టేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అనుమతి లేకుండా ఎల్సీలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యంగా సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆమె వెంట ఏడిఈ చంద్రశేఖర్ రావు, విద్యుత్ ఉద్యోగులు తదితరులున్నారు.

భవిష్యత్తు మార్పు కోసం పరీక్షలు రాయండి..

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఈ సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా మంచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రయాణ పరంగా ఇబ్బందులు ఏర్పడితే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు సహకరించి వారిని పరీక్ష కేంద్రాలకు తీసుకువెళ్లి విద్యార్థులకు తోడ్పాటును అందించాలని ఆయన కోరారు.

కోడేరు ఎంపీఓ పై దాడి పట్ల నిరసన..

నవతెలంగాణ - ఊరుకొండ

కోడేరు ఎంపీఓ పై దాడి చేసిన సంఘటన పట్ల ఊరుకొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేశారు. ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్ ల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎంపీఓలు కార్యదర్శులు, కార్యాలయపు సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండల కేంద్రంలో కేవీపీఎస్ డైరీని ఎస్సై మహేందర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్సై మహేందర్ ను కేవీపీఎస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. దళితులు కుల వివక్షకు గురికాకుండా చూడవలసిన బాధ్యత మీదేనని కేవీపీఎస్ నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు, వంగూరు మండల అధ్యక్షులు పెద్ద వెంకటయ్య ,మండల ఉపాధ్యక్షులు కురుమేటి మంత్రి వెంకటయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి, వంగూరు మండల యూటీఎఫ్ అధ్యక్షులు నరసింహులు ,కల్వకుర్తి కేవీపీఎస్ మండల బాధ్యులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సోమవారం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ప్రత్యేక సమావేశం ఈ సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, పిసిసి మాజీ సభ్యులు సూదిని రాంరెడ్డి తదితర ముఖ్య నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మన్నే జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం ద్వారానే అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని నమ్మకం ప్రతి ఒక్కరిలో కలిగిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, కౌన్సిలర్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో చెంచు సంఘం నాయకుడు మృతి



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన, చెంచు సేవా సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుతనూరి నరసింహ (65) సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం .. ఇంటి ముందు బట్టలు ఆరవేసే వైరుకు ఎర్త్ విద్యుత్తు రావడంతో గమనించక వైరు పై బట్టలు ఆరేసేందుకు వెళ్లగా విద్యుత్ షాకు గురైనట్లు తెలిపారు. దీంతో అక్కడికక్కడే పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు విలపిస్తూ తెలిపారు. ఇదిలా ఉండగా ఉడుతనూరి నరసింహ గతంలో ట్రైకార్ డైరెక్టర్ గా మరియు ఎన్నో చెంచు సేవ కార్యక్రమాలలో ప్రధానంగా పాల్గొనేవారని తెలిపారు. చెంచుల అభివృద్ధి కోసం తనవంతుగా ఎంతో కృషి చేశారని చెంచు సేవా సంఘం నాయకులు కొనియాడారు. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్ నగర్ చెంచు సేవా సంఘం ఉపాధ్యక్షులుగా కూడా కొనసా గుతున్నట్లుగా వారు తెలిపారు. ఉడుతనూరి నరసింహ మృతి వార్త తెలియగానే చుట్టుపక్కల చెంచు సేవా సంఘాల వారు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి కుటుంబ సభ్యులకు పరామర్శలు తెలుపుతున్నారు. నరసింహ మృతి చెంచులకు తీరని లోటు అని వారు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నారు. మృతునికి భార్య లింగమ్మ మరియు కుమారులు కూతుర్లు ఉన్నారు. మృతుడు గతంలో చెంచుగూడెం గ్రామంలో నివాసం ఉండేవారని, ఇటీవల కాలంలో కొండనాగుల గ్రామానికి వచ్చి సొంత ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు.

మున్నూరు కాపులకుకార్పొరేషన్ అభినందనీయం

- మున్నూరు కాపు నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తుల కోసం ప్రత్యేకంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సోమవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం ప్రభుత్వాలను విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల లోపే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మున్నూరు కాపు కులస్తులలో వెనుకబడిన వర్గాలకు ఈ కార్పొరేషన్ ఎంతో మేలు చేస్తుంది అన్నారు. మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, ప్రభుత్వానికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్.. తీగల సుభాష్ సెక్రటరీ పాలమూరు సతీష్, జగదీష్, ప్రవీణ్, పాప, మున్సిపల్ కౌన్సిలర్లు తీగల సురేంద్ర,పదమ్మ, వెంకటయ్య, నిరంజన్, మున్నూరు కాపు యూత్ సభ్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు విస్తరించాలి



నవతెలంగాణ- కందనూలు

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలని మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. హిమాలయ బ్యాంకట్ హాల్‌లో నిర్వహించిన లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. నాగర్ కర్నూల్ లో క్లబ్ ప్రారంభం చేసి ఇప్పటి వరకు 34 సంవత్సరాలు అయిందని, అప్పటి నుండి ఈ రోజు వరకు కూడా అధ్యక్షులు గా పనిచేసిన వారు పట్టణం లో మరియు పరిసర ప్రాంతాలలో ఎన్నో సేవలు అనగా బస్ షెల్టర్లు, ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, పాఠశాల కు వాటర్ ట్యాంకులు, అన్నదాన కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ద్వారా చేస్తున్నారని ముఖ్యంగా ఈప్రాంతంలో అనేక మందికి రక్తదానాన్ని అలవాటుగా చేసారని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో క్లబ్ అధ్యక్షులు గా పనిచేసిన మాజీ గవర్నర్ రాధాకృష్ణ దంపతులను, మాజీ అధ్యక్షులు రాజయ్య,చంద్ర శేఖర్ రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, తెప్ప శ్రీను, ప్రేమకుమార్ రెడ్డి దంపతులను మరియు రాచూరి వెంకటరాజ, దొంతు శంకర్, హకీమ్ విశ్వప్రసాద్, లక్ష్మి నరసింహ గౌడు, లగిశెట్టి కోదండ రాములు, రాంచంద్రరెడ్డి లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఎక్కువ సంఖ్యలో సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 10 ఫిర్యాదులు



నవతెలంగాణ- కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 10 ఫిర్యాదు దారులు వచ్చారు. తగు న్యాయం గురించి 06, భూమి పంచాయతీలు 03,భార్య భర్తల గొడవలు 01 ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి..



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఊరుకొండ మండల కాంగ్రెస్ నేతలు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రం లోని శ్రీ భ్రమరాంబ దేవాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పది లక్షల విలువచేసే సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నేతలు సంతోష్ రెడ్డి, మేకల యాదయ్య, బోయ రవి, అరిఫ్, రఫిక్, వెంకటేష్, శివకుమార్, ఖాజా, శ్రీశైలం, అశోక్ లు ప్రారంభించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని మండల నాయకులు అన్నారు. కార్యక్రమములో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల సమయంలో జీరాక్సు సెంటర్లు మూసివేయాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



పదో తరగతి పరీక్షల సమయంలో జీరాక్సు సెంటర్ లు మూసి ఉంచాలనీ తిమ్మాజిపేట ఎస్ఐ నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నేటి నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9.30 నిమిషాల నుంచి 12.30 వరకు ఏవరు కూడా జీరాక్సు సెంటర్ లు తెరవరాదని. అదేవిదంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని గుంపులు గుంపులుగా ఉన్నచో కేసులు నమోదు చేస్తామని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.

పది పరీక్షలు షురూ.. తొలి రోజు ప్రశాంతం



కందనూలులో..

కందనూలు : పదో తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా 59పరీక్ష కేంద్రాల్లో తొలి రోజు తెలుగు ప్రథమ భాష పరీక్షకు 10532 విద్యార్థులకు గాను 10513 మంది విద్యార్థులు హాజరు కాగా 19మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు విద్యార్థులు తల్లిదండ్రులతో, వారివారి బంధువులతో పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకున్నారు. జిల్లా కేంద్రం, బిజినపల్లి మండలంలోని పరీక్షా కేంద్రాలను డీఈవో సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు,జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు వివిధ మండలాలలోని 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్లలోపు జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు.జిల్లాలో తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన వెల్లడించారు

తాడూర్ : ప్రశాంతంగా పదవ తరగతి మొదటి పరీక్ష సోమవారం తాడూరు మండల పదవ తరగతి పరీక్ష తెలుగు ప్రశాంతంగా ముగిసిందని ఎంఈఓ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు మండలంలో రెండు సెంట్రల్ కేజీబీవీ తాడూర్ శిరీష వాడ జడ్పీహెచ్ఎస్ రెండు సెంట్రల్‌లో మొత్తం విద్యార్థులు 393 మందికి గాను 392 మంది హాజరు అయినారు కేజీబీవీ తాడూర్ జడ్పీహెచ్ఎస్ 252 కు 251జడ్పీహెచ్ఎస్ సిరసవాడ 141 కు 141 హాజరు తాడూరు జడ్పీహెచ్ఎస్‌కు సంబంధించిన ఒక విద్యార్థి ఇటీవల ప్రమాదం వలన మరణించాడని తెలిపారు.

తెలకపల్లి : మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 788 మంది విద్యార్థులకి గాను 787 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్ష రాసినట్లు వారు తెలిపారు. ఒకరు గైరాజరైనట్లు తెలిపారు సెంటర్లవారీగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో216 మంది విద్యార్థులు, తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో172 మంది విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో210 మంది విద్యార్థులు, కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో189 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంట్ ఆఫీసర్ చీఫ్ సూపర్డెంట్ తో పాటు ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసినట్లు వారు తెలిపారు.





పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి : మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా జటప్రోల్ మరియు పెంట్లవెల్లి లో పరీక్షలు సజావుగా సాగాయి. పకడ్బందీగా విద్యార్థులను చెక్ చేసి ఎటువంటి కాపీ చేయకుండా పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ హిమబిందు, మండల విద్యాధికారి చంద్రు నాయక్ పరిశీలించారు. విద్యార్థులు 5 నిమిషాలు లేటు వచ్చిన అనుమతి ఇవ్వాలని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని చంద్రు నాయక్ అన్నారు. పెంట్లవెల్లి మండలంలో మొత్తం 197 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరైనట్లు ఆయన తెలిపారు.

బీరప్ప బండారోత్సవాల్లో ఎమ్మెల్యే



ఉట్కూర్ : మండలంలోని నిడుగుర్తి గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బీరప్ప బండారు ఉత్సవాలలో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , అభిమానులు, గ్రామ పెద్దలు , గ్రామస్తులు , కురువ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

- పీడీ నరసింహారావు



నారాయణపేటటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని పీడీ నరసింహారావు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో సోమవారం పోషణ్ పకోడా గురించి చిన్న పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీ హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, బాలింతలకు పాలు , గుడ్లు , కూరగాయలు వాటిపై వివరించాలని సూచించారు. చిన్నతనం నుంచి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. 10,12,13,16,17 వార్డులలో 1,2 లలో పోషన్ పకోడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ సరోజమ్మ, డా. బాలాజీ, లక్ష్మి, పీ.సురేఖ, లక్ష్మీబాయి, విజయలక్ష్మి అనిత, కృష్ణవేణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీని.. తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



నారాయణపేటటౌన్: జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ లోని యూపీహెచ్‌సీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని ఫిజియోథెరపీ సెంటర్, పరికరాలను వైద్యాధికారి పరిశీలించారు. అక్కడున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కేంద్రానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. యూపీహెచ్‌సీలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. గతంలో కంటే ఇప్పుడు యూపీహెచ్‌సీలో ఔట్ పేషెంట్లు పెరిగారని డాక్టర్ నరసింహారావు సాగరి తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి, డాక్టర్ వందన, ఫిజియోథెరపిస్ట్ ను, వైద్య సిబ్బంది ని అభినందించారు. ఈ సందర్భంగా వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు.

టైలరింగ్‌లో మహిళలకు ఉచిత శిక్షణ



క్రిష్ణా : టైలరింగ్, బ్యూటీ పార్లర్ విభాగంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎస్బీఐ గ్రామీణ స్వయం శిక్షణ సంస్థ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డైరెక్టర్ జీ. శ్రీనివాసు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు భవనంలో ఏర్పాటు చేసిన టైలరింగ్‌లో అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాల్లో యువతీ, యువకులకు గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి సంబంధించిన విభాగంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు వసతి, ఉచిత భోజన సౌకర్యం కల్పించడంతో పాటు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. వారికి స్వయం ఉపాధి నిమిత్తం లోన్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, డీపీఎం మసాన్న, ఇన్‌చార్జి ఏపీఎం బసవరాజ్, సీసీలు, టీఏలు, ఎఫ్ఏలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



నర్వ : నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ దాడి చేసి అవమానపరిచిన స్థానిక ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలని నర్వ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలో జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం నర్వ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ బాలాజీ గౌడు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఎంపీఓపై దాడి చేయడం దారుణమన్నారు. ఏదైనా విషయాలు ఉంటే సానుకూలంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలా కానీ ఒక అధికారిపై దాడి చేసి అవమానపరచడం సరైనది కాదన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ శివరంజని, పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్రీకాంత్ రెడ్డి, ఈ పంచాయతీ ఆపరేటర్ శ్రీకాంత్, ఖాజామైనొద్దీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి వారింటో విషాదం

క్రిష్ణా : పెళ్లి వేడుకల్లో సందడిగా ఉన్నా గ్రామంలో ఒక్కసారిగా చావుకేకలు పెట్టిన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కుసుముర్తి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, తెలిపిన వివరాలు ప్రకారం, కుసుముర్తి గ్రామానికి చెందిన బి దుర్గాప్ప బీ. సైదమ్మా కూతురు వధువు నాగారత్న, అదే గ్రామానికి చెందిన బీ శేఖప్ప, సోనమ్మ కుమారుడు వరుడు పార్వతలయ్య ఆదివారం ఉదయం 10.30 ఇంటి ముందు ఇద్దరు పెళ్లి సందడిలో ఉన్న అనంతరం సాయంత్రం ఇంటి నుంచి 7గంటలకు గ్రామ ఆంజనేయ దేవాలయనికి ఊరేగింపుగా బ్యాండ్, బాజలతో, డిజె సౌండ్ భారీగా మొగుతూ వెళుతుండుగా పెళ్లి ఊరేంపుగా వెళుతున్న పెళ్లి కూతురు నాగరాత్న చిన్ననాన్న బీ. సైదాప్ప వయసు (45) పెళ్లి ఊరేంపులో తాగిన మైకంలో డ్యాన్స్ ఆడుతూ తీవ్రంగా అలసి పోయి రాత్రి ఇంటికి చేరుకొని నిరుతాగి కుప్పకూల్చి కిందపడిపోయినట్లు తెలిపారు. వెంటనే కృష్ణ మండలం కేంద్రంకు తరలించి అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్ర రాయిచూర్ జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పచ్చని తోరణలో పెళ్లి ఇంట్లో విషాదం చోటు చేసుకొన్నా సందర్భంగా కుటుంబ సభ్యులు రోధనలో మిన్నంటాయి. మూడు, నాల్గు సంవత్సరాల నుంచి వివిధ కార్యక్రమంలో డీజే సౌండ్ ద్వారా యూవకులు మృతి చెందిన సంఘటనలు లేకపోలేదు. ప్రభుత్వం డీజేలను అనుమతులు రద్దు చేసిన స్థానిక డీజేలను అనుమతులు ఇవ్వడంతో ఇలాంటి శుభాకార్యక్రంలో విషాదం చోటు చేసుకుంటున్నాయని మండలం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభమైన 'పది' పరీక్షలు

ఉట్కూర్ : సోమవారం ప్రారంభమైన పదో తరగతి మొదటి పరీక్ష తెలుగు ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు ఎవరూ గుంపులు గుంపులుగా ఉండకుండా చూశారు. మొదటి రోజు పదో తరగతి పరీక్షలు విద్యార్థులు రాశారు. పరీక్షల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసు కున్నారు. ఉట్కూర్‌లోని పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు.

నర్వ : పదో తరగతి వార్షిక పరీక్షలు నర్వ మండల కేంద్రంతో పాటు పెద్ద కడుమూర్ పరీక్ష కేంద్రాలలో మొదటిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 8గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకుని వారికి కేటాయించిన నెంబర్లను సరిచూసుకొని పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లి పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పది పరీక్షలు సజావుగా జరిగాయని ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. ఎస్ఐ కురుమయ్య ఆధ్వర్యంలో మూడు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులకు పది తులాల వెండి మెడల్స్

మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు 10 తులాలు వెండి మెడల్‌ను బహుకరించనున్నట్లు బీ కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో బీకేఆర్ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతిలో 10జీపీఏ ఎంతమంది సాధిస్తే అంతమంది విద్యార్థులకు పది తులాల వెండిని అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఉన్నత చదువుల కోసం నిరుపేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందజేయనున్నట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఏమాత్రం ఆందోళన చెందకుండా సమయాన్ని వృథా చేయకుండా ప్రశాంతంగా పది పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10 జీపీఎ సాధించిన విద్యార్థులకు మాత్రమే వెండి మెడల్స్‌ను అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

క్రిష్ణా : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల కోసం మండల వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేసి మౌలిక వసతులు కల్పించారు. మండలంలోని ముడుమల్, గుడెబల్లూర్, కున్సీ, కృష్ణా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మేరీ మెమోరియల్ పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు మొత్తం 300 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. ఒకరూ గైర్హాజరయ్యారని, వీరి కోసం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వైద్య సిబ్బందిని అన్ని పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి సంఘటనలు చోటుచే సుకోకుండా ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ దయాకర్ రెడ్డి పరిశీలించారని మండల పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ నరసింహులు తెలిపారు.







ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సహకరించాలి

- కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్



కందనులు : నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు నైతికంగా జరిగే విధంగా తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ రాజకీయ పార్టీలకు సూచించారు. మార్చి, 16వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. 85 సంవత్సరాల వయస్సు నిండిన సీనియర్ సిటిజన్లు, డివ్యాంగులు అందరికీ ఫారం 12డి ఇవ్వడం జరుగుతుందని వీరిలో ఎవరైనా తన ఇంటి నుంచే ఓటు వేయాలని అనుకునేవారు పూరించిన ఫారం 12 డి నీ ఏప్రిల్ 22వ తేదీ లోపల ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు. ఏప్రిల్, 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి 29 ఏప్రిల్, 2024 వరకు అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలను,ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. లిక్కర్, డబ్బు పంపిణీ, ప్రలోభాలు వంటివి ఏ స్థాయిలో జరిగిన డేగ కండ్లతో పసిగట్టడానికి తమ బృందాలు సిద్ధంగా ఉన్నాయి కాబట్టి అలాంటి పనులు చేయవద్దని తెలియజేశారు. కలెక్టరేట్ లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం, నిర్వహణ పై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్ కే సీతారామారావు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎం.సీ.ఎం.సీ సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



కందనూలు : పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం G -1 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ , అధికారుల తో కలిసి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తిం చడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. మీడియా కోసం అందు బాటులో ఉన్న సదుపా యాలను, ఎంసీ ఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. పార్ల మెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీ డియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేప ర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడి యో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంఎంసీ నుంచి ముందస్తు అను మతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా అనిల్‌రెడ్డి



ఊరుకొండ : మండలంలోనీ నిరుపేద కుటుంబాలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు, ఊరుకొండ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రవీందర్‌గౌడ్ అన్నారు. సోమ వారం ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన షరీఫా(55) గత కొన్ని రోజులగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి తక్షణ సహాయం కింద రూ.5వేలు, తిరుమణి రవీందర్ గౌడ్ తమ వంతు సహాయంగా రూ.2వేలు మొత్తం ఏడు వేలు కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్‌ఐగా జీ.నరసింహ

నారాయణపేటటౌన్ : నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ నూతన (ఆర్ ఐ) రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా జీ.నర్సింహ సోమవారం ఆర్‌ఐ అడ్మిన్‌గా పదవీ బాధ్యతలు స్వీక రిం చారు. ఇంతకుముందు సీ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్ లో విధులు నిర్వహించి బదిలీపై నారాయణపేట కు రావడం జరిగింది. ఇంతకుముందు ఆర్ ఐ అడ్మిన్ గా ఉన్న ఎస్. శ్రీకాంత్ బదిలీపై టీఎస్పీఏ హైదరాబాద్ ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. నూతన ఆర్‌ఐ అడ్మిన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం జీ.నర్సింహ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని..వ్యక్తి మృతి



క్రిష్ణా : ద్విచక్ర వాహనం ఢీకొని తంగడిగి గ్రామానికి చెందిన ఆలంపల్లి ఆంజనేయులు(42) మృతి చెందిన సంఘ టన నారాయణ పేట జిల్లా కృష్ణ మండ లంలోని దయ్యల మోరి వద్ద ఆది వారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గూడేబల్లూరు గ్రామంలో వివాహానికి హాజరై బైక్ మీద తిరిగి వస్తుండగా కృష్ణ గ్రామ శివారులో రాత్రి సమయంలో ఎదురుగా నేరేడుగం గ్రామానికి చెందిన గుంట గణేష్ అనే వ్యక్తి అజాగ్రత్తగా బైక్ నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టగా ఆంజనేయులు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో వెంటనే పోలీసులు సమాచారం అందిచగా సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఆలంపల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి , పోస్ట్ మార్టం నిర్వహించి సోమవారం మృత దేహం అప్పగించారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు . ప్రమాదం శాత్తు మృతి చెందిన ఆంజనేయులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెట్టే ఆనంద్, కావలి హనుమంతరాయ కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బిజినేపల్లి : మండలంలోని పీరియనాయక్ తండా గ్రామ పంచాయతీలో సోమవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి నిధులు మంజూరు కావడంతో గ్రామ ఉపసర్పంచ్ వార్తావత్ మాన్య నాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బీటీ రోడ్డు నుంచి మాన్యా నాయక్ ఇంటి వరకు రోడ్డును వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎం తావుర్య నాయక్ . ఎం లక్ష్మి ,సేవే నాయక్ , ఆర్ శంకర్ నాయక్ , హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

